TELUGU ASSOCIATION OF GREATER CINCINNATI


తెలుగు వెలుగు

# తరంగిణి

## దీపావళి 2012 సంచిక



## దీపావళి శుభాకాంక్షలు




తరంగిణి ప్రేక్షకులందరికీ

దీపావళి శుభాకాంక్షలు తెలుపుకొంటూ ... మీ

# RAJI REDDY & VINEETHA KANDI

# దీపావళి శుభాకాంక్షలు!



ప్రచురణ : ద్విసాంవత్సరిక పత్రిక

మూల్యము: అమూల్యము!

## తరంగిణి కార్యవర్గ సభ్యులు :

- RAMAN ABBU
- RAM NANDRA
- RAJU KUNAPARAJU
- RAMANA NAGISETTY
- RAO AVANTHSA

# సంపాదకీయం

*"ఏ దేశమేగినా ఎందుకాలిడినా*
*ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా*
*పొగడరా నీ తల్లి భూమి భారతిని*
*నిలుపరా నీ జాతి నిండుగౌరవము"*

రాయప్రోలు వారి కలము నుంచి జాలువారిన ఈ గేయాన్ని మన తెలుగువారు అక్షరసత్యాలుగా మారుస్తున్నారనటంలో ఏ మాత్రం సందేహం లేదు. ఇందుకు నిదర్శనం ఈ తరంగిణి వేడుకలకు విచ్చేసిన మీ అందరూనూ!

మతానికి అతీతంగా ప్రతి ఒక్కరి అభిమతం సేకరిస్తే, ప్రియాతిప్రియమైన బాల్యస్మృతి ఒక్కటి చెప్పమంటే, అందరి మదిలో మెదిలే జ్ఞాపకాలలో మొదట కదలాడే జ్ఞాపకం బంధువులందరితోనూ, స్నేహితుల మధ్యా జరుపుకున్న ఏదో ఒక పండగకు సంబంధించినదే అయి ఉంటుంది. పెద్దలందరికీ ఉన్న హృదిచక్కటి పండుగ జ్ఞాపకాలు చిన్నారులకూ ఇలా తరంగిణి వేడుకల రూపంలో అందటం ఆనందదాయకం. మరీ ముఖ్యంగా, చిన్నారులే తమ ఆట-పాటలతో, ఆకట్టుకునే ప్రదర్శనలతో ఈ వేడుకలలో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. ఇందుకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకూ, గురువులకూ ప్రత్యేక ధన్యవాదాలు!

డిసెంబర్ 8, 2012 న జరుగుతున్న తరంగిణి దీపావళి వేడుకలకు ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం. తరంగిణిని ప్రోత్సహిస్తున్న సభ్యులు, ప్రకటనదారులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషుల అభినందనల సహితంగా అందరికీ దీపావళి శుభాకాంక్షలు!

మీ అమూల్యమైన అభిప్రాయాలను మరియు ప్రచురణ కోసమై రచనలను ఈ క్రింది ఈ-మెయిల్ కి పంపగలరు.


**సంపాదకురాలు : దీప్తిశ్రీనివాస్ పెండ్యాల.**

**సలహాలు&సహాయకులు : తరంగిణి కార్యవర్గ సభ్యులు.**

**Editor-in-chief: Deepthi Srinivas Pendyala**

**Suggestions & Support: TARANGiNi Committee Members.**

**Contact: info@tarangini.org**

# ఈ సంచిక లో . . . .


- దీపావళి కార్యక్రమ వివరాలు ...

  (Program Schedule)
- దీపావళి రోజు లక్ష్మీదేవి పూజల ఆంతర్యం?! ...
- తెలుగువారి సంస్కృతి కి ప్రతీక - సంక్రాంతి ...
- చిన్నారిలోకం Kids Special....
  - తన ద్వేషమే తన శత్రువు- కథ
  - సరదా సమయం -FUN TIME!
- సాహితి
  - మా తెలుగు తల్లికి మరో చిన్ని మల్లెపూదండ-కవిత
  - భావుకతా నీకిదే పునః స్వాగతం! -కవిత
- రమణీయం ...ఈ తరంగణీయం!! ...

  (Photo Gallery)
- తరుణీ తరంగిణి -Ladies Special

# DEEPAVALI-2012

# EVENT PROGRAM SCHEDULE

**Welcome Address**

Deepthi Srinivas Pendyala

**Lamp Lighting**

Bhajan Songs
Radhika Ramanuja Dasi

- Aamuktha Boyinepally
- Aashna Kaila
- Adarsh Ponaka
- Harshitha Uppalapati
- Kalpak Duddella
- Krishna Chaudhari
- Nitya Duddella
- Pardhasaradhi Namburi
- Pranav Somireddy
- Reva Billa
- Sanjana Subbarayan
- Sarvesh Sakthivel
- Srujay Somireddy
- Tanvi Reddy
- Viswanath Namburi

Maa Telugu Talli
Das Chebattina

- Abhishek Nandra
- Anjali Chebattina
- Anya Thumma
- Megha Battina
- Nishidha Koneru
- Ruthvik Abbu
- Shriya Pendyala
- Suhas Kolli

Little Superstars
Uma Dhanapal /
Shashi Ramesh

- Akhilesh Ponna
- Ashrita Kondapalli
- Neil Ramesh
- Nethra Likki
- Rohan Bollapalli
- Srinandini Bhavanam

Em Pillo Em Pillado
Madhuri Reddy /
Rajani Konda

- Aditi Talusani
- Avaneesh Konda
- Chinmay Machavaram
- Sahithi Bhagavatula
- Saketh Reddy Kalikiri
- Shravya Kundety
- Taman Krish Yaskhi
- Tanvi Talusani

## Love Birds
Veena Birru / Smitha Prathy

- Arjun Rajagopala
- Aynesh Prathy
- Mahita Somanchi
- Nidhi Karnati
- Rhea Rao
- Riya Terala
- Vibhath Birru
- Yaiath Birru

## Dhintana Dancers
Mamatha Gudimalla / Sowmya Kommuru

- Aadya Gujja
- AbhinavRam Chaladi
- Hitesh Burada
- Neha Nadimetla
- Rishi Bollapalli
- Srihan Vemuru
- Sumedha Kommuru
- Varsha Battina

## Festivals of India
Mamatha Gudimalla / Madhavi Nallari

- Adarsh Ponaka
- Alekhya Kondragunta
- Ananya Cherukuri
- Anisha Nandra
- Arvind Prasad
- Kalpak Duddella
- Nimisha Ambati
- Nithya Duddella
- Pardhasaradhi Namburi
- Pavan Vattyam

- Ritvik Reddy Irigireddy
- Ronith Abbu
- Shriya Pendyala
- Sneha Kandi
- Sowmya Vytla
- Srujay Reddy Purma
- Swaathi Reddy
- Tarun Killi
- Viswanath Namburi
- Vaibhav Cherukuri

- Avani Kondragunta
- Bhanu Peddi
- Kavitha Reddy
- Madhavi Nallari
- Narendra Kondragunta
- Padma Devineni
- Radhika Namburi
- Rajendra Kollli
- Raj Nallari
- Ram Nandra
- Rama Duddella
- Ramesh Raparthi
- Sangeetha Gunda
- Saritha Nandra
- Shailaja Vattyam
- Smitha Garikapati
- Sowmya Kommuru
- Sucharitha Nalagatla

## Om Namo Nataraja!!
Anupa Mirle
Gayathri Irigireddy

- Harshita Nune
- Nitya Duddella
- Riya Irigireddy
- Tanvi Reddy

**Kolaveri Di**
Rama Mamidi
Gayathri Devarakonda

- Himesh Reddy
- Kanishk Devarakonda
- Mansi Mamidi
- Mansi Vadayala
- Spandana Grandhi

**Stylish Power Stars**

Sirisha Kothapalli

- Kushal Varma Kothapalli
- Nikil Prabhakar
- Rinav Tata
- Tanush Duggisani
- Saketh Nallapaty
- Sritan Vemuru

**Chindhulu**
KAPS

- Anjali Krishna Suryadevara
- Anvitha Katamneni
- Haarika Bondalapati
- Annika Krishna Suryadevara
- Sritanvi Devineni
- Suniska Prathipati
- Veda Adusumalli

**Cool Desi girls**
Uma Dhanapal / Shashi Ramesh

- Aishwarya Ponna
- Meghana Thumma
- Nitya Ramesh
- Nandini Likki
- Nandini Gummalla
- Sreya Komatineni

**Sagara Sangamam**
Suja Manoj / Madhuri Kunaparaju

- Madhuri Kunaparaju
- Mamatha Gudimalla

**Hindi Medley**
Kavitha Allam

- Anya Thumma
- Himani Yalamaddi
- Nikithi Tripurani
- Sanjana Are
- Vimathi Gummala

**Bolo SriRam JaiRam**
Mamatha Gudimalla / Jyothi Dasari

- Amuktha Boyenapally
- Manasvi Guduru
- Neha Gunda
- Nishi Gandra
- Sahithi Maruthi Pavan
- Sonali Reddy Dasari
- Venkat Gannamraj

**Laloo Darwaja**
Neelima Datla

- Anjali Vadlamani
- Anusha Vadlamani
- Nishi Tonangi
- Reva Reddy
- Shruthi Datla

Tarangini Updates

**Musical Night by Mason Rhythms**
Dilip Thiagarajan Group

- Dilip & Radhika Thiagarajan
- Karthik Sarguru
- Sendhil Erulappan
- Jingu Rajaram
- Bhavani & Jaishree Shankar
- Sridhar Balasubramaniam
- Dinesh Mani

**Maduka Saptham**
Vamsi Chittaj / Sailaja Bankuru

- Deepthi Nune
- Meghna Kilaparthi
- Mounica Burada
- Sahaja Ampolu
- Sanjana Reddy

**Hip-hop Dance**
Nishidha Koneru and Mason Dance Center (XOXOXO song) / Rajita Koneru

- Megha Battina
- Neha Patil
- Nishidha Koneru
- Raina Chada
- Sanjana Reddy
- Shravya Kolli

**Fusion Beats**
Divya Vinod / Swarna Vinod

- Kavya Vinod
- Sowmya yaddanapudi
- Tani Madichetty

**Dance N' Beats Group**
Mamatha Gudimalla

- Abhishek Nandra
- kasyap yaddanapudi
- Kiran Boyinepally
- Ruthvik Abbu
- Srcharithi Tirumalaraju
- Srikar Pasula
- Sritej Devineni
- Vineet Prasad

**Tarngini Rockers : Radha O Radha**
Mamatha Gudimalla
Usha Polaki & Lakshmi Prasad

- Lakshmi Prasad
- Madhavi Muddana
- Madhavi Nallari
- Mamatha Gudimalla
- Nandhini Thirunavukarasu
- Niraj Koneru
- Pranav Reddy Purma
- Rajeev kunaparaju
- Usha Polaki
- Vasavi Boyinepally
- Vimala V. Killi

**Hindi Medley**
Sanjana Datla / Chairtra Tirumala Raju / Mekhala Rao / Neelima Datla

- Chairtra Tirumala Raju
- Mekhala Rao
- Sanjana Datla

**Gajdi Jawani Bhangra**

- Karambir Tatla
- Nick Hershey
- Nimit Desai
- Johnson Thomas
- Sheena Kothari
- Simran Jetha
- Priyanka Ram
- Smruthi Ram

# దీపావళి రోజు లక్ష్మీ పూజలు ఎందుకు చేస్తారు?!

*By: Deepthi Pendyala-deepthinivas@gmail.com*




**దీపావళి రోజు సాయంకాలం అవగానే పెద్దవారు ఇంటి లోపలా, బయటా దీపాలు వెలిగించి లక్ష్మీపూజలు చేస్తుంటే, పిల్లలు బాణసంచా కాల్చటం కోసం ఎదురు చూడటం మనందరికీ తెలిసిందే!!**

**చాలా మంది కి తెలీనిదల్లా లక్ష్మీ పూజల అంతరార్థం !**

**దీనికి శాస్త్రాలు ఒక కథను వివరించాయి!**

దేవేంద్రుడు ఇంద్ర పదవిని అలంకరించాక బ్రహ్మదేవుడు ఒక తెల్లటి పట్టపుటేనుగును వాహనంగా స్వీకరించమని చెబుతాడు! బ్రహ్మ ఆజ్ఞానుసారము మరొక వాహనంగా ఐరావతము ని స్వీకరించుటకు అప్పటి తన వాహనమైన *'ఉచ్చైశ్రవం'*అనే అశ్వం పైన స్వర్గం నుంచి కిందికి వచ్చాడు.

ఇంద్రుడి పినతల్లి మనుమరాలు "ఇరావతి" సంతానమే ఈ ఐరావతం. అందరి అనుమతి తో ఐరావతం తో పాటుగా తన సోదరి "భద్రమాత" సంతానమైన కామధేనువు "సురభి" ని కూడా తీసుకుని స్వర్గలోకానికి తిరిగి వస్తాడు!

ఉత్తమమైన మేలుజాతి వాహనాలను పొందిన దేవేంద్రుడు, సర్వాంగసుందరంగా అలంకరించబడిన తన పట్టపుటేనుగు ఐరావతంపై స్వర్గ కేంద్రమైన అమరావతీ నగర వీధుల్లో, జయజయధ్వానాల నడుమ ఊరేగుచున్నాడు! ఆ సమయంలో అటువైపుగా వచ్చిన దూర్వాస మహాముని ఇంద్రుని ఆశీర్వదించి, ఒక అరుదైన సువాసననిచ్చే పూమాలను బహుకరిస్తాడు! ఆ పూలహారాన్ని ఇంద్రుడు ప్రేమతో తన ఐరావతానికి వేస్తాడు! అలవాటు లేని కోలాహలానికి తోడుగా ఈ కొత్త సువాసన ముక్కుపుటాలకు సోకటంతో ఐరావతం, చీకాకుతో ఘీంకరించి, ఆ పూమాలను తీసి తొక్కివేసినది.



ఇంద్రుడు, ఈ విషయం గ్రహించేలోపలే దూర్వాసుడు తన బహుమతి పట్టపుటేనుగు కాళ్ళ కింద నలగటం చూసాడు! అంతే!! ఇంద్రుడే అహంకారంతో ఈ పని చేసి ఉంటాడని భావించి, పట్టరాని ఆగ్రహంతో " ఈ ఐరావతం సహా నీ సకల సంపదలూ సముద్రము పాలవుగాక!" అని శపిస్తాడు! అలా కామధేనువు, కల్పవృక్షం, ఐరావతం, అమృతం మొదలగు స్వర్గలోకపు సంపదలన్నీ సముద్రం లో కలిసిపోతాయి!

ఈ పరిణామంతో దిక్కుతోచని ఇంద్రుడు త్రిమూర్తులను శరణు వేడుతాడు! అపుడు వారు "దీప రూపం లో లక్ష్మీదేవి ని పూజించి, ప్రసన్నం చేసుకోగలిగితే సంపదలన్నీ తిరిగి సంప్రాప్తమవుతాయి" అని తరుణోపాయం చెబుతారు! వారు చెప్పిన విధంగా లక్ష్మీదేవిని పూజించి ప్రసన్నం చేసుకుంటాడు ఇంద్రుడు!

అటుపై, లక్ష్మీ దేవి అనుగ్రహంతో, క్షీరసాగరమథనం ద్వారా ఆస్తులన్నీ తిరిగి చేకూర్చుకోవటం మనకు తెలిసిందే! అలా ఆశ్వయుజమాసం లో, దీపావళి రోజు సకల సంపదల నిమిత్తమై, లక్ష్మీదేవిని పూజించటం ఆరంభమయ్యిందని మన శాస్త్రాలు చెబుతున్నాయి!



*********

దీపం జ్యోతి పరబ్రహ్మం
దీపం సర్వ తమోపః
దీపేన సాధ్యతే సర్వం
సంధ్యాదీప నమోస్తుతే ||

మనలో అజ్ఞానాన్ని తొలగించి, మనలో జ్ఞానజ్యోతిని వెలిగించే తేజోమయమైన దీపాన్ని వెలిగించే సమయం లో పఠించవలిసిన శ్లోకం!

<u>చిన్న మాట :</u> మీ మనస్సుకీ, భగవంతునికీ అనుసంధానమే మంత్రం. ఒక శ్లోకానికి కానీ, మంత్రానికి కానీ ఉండే శక్తి ని మనం ఊహించలేము. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ ఆ ధ్వని తరంగాలు మనకు కావలసిన వారిని చేరుతున్నాయి అని ఎలా ఐతే నమ్ముతామో, మీరు మంత్రం పఠిస్తూ కూడా "ఇది భగవంతుడిని చేరుతుంది" అని గొప్ప నమ్మకం కలిగి ఉండండి. అది ఖచ్చితంగా చేరి తీరుతుంది. ఒక చిన్ని మంత్రం రోజూ ఇష్టంగా స్మరించండి. ఏదో ఒక సమయం లో, అది వర్క్ ప్లేస్ అయినా, ఇల్లు అయినా ... కళ్ళు మూసుకుని ఇష్ట దైవాన్ని తలచుకుంటూ చదివే ఒక్క మంత్రం మీలో ఎంతో ఉత్సాహాన్ని నింపుతుంది.



# తెలుగువారి సంస్కృతికి ప్రతీక – సంక్రాంతి

*By*- Dr.Maadugula BhaskaraSharma

Madugula.bhaskarasharma@gmail.com

సూర్యుడు మనకు ప్రత్యక్ష దైవం. ఖగోళ, జ్యోతిష శాస్త్రాల ప్రకారం ప్రతి నెలా సూర్యసంచారం ఒక రాశి నుంచి మరొక రాశి లోనికి జరుగుతుంది. జనవరి 14 న సూర్యుడు ధనుస్సు నుండి మకరరాశి లోనికి ప్రవేశిస్తాడు. అలా రాశులలో అర్థాంశ సంచారం లో రాశిషట్క భోగం పొందిన కాలాన్ని 'ఆయనం' అంటారు. సూర్యుడు మకరం నుంచి మిథునం వరకు సంచరించే కాలాన్ని ఉత్తరాయణం గాను, కర్కాటకం నుంచి ధనుస్సు వరకు దక్షిణాయనం గాను విభజించారు. అలా ఉత్తరాయణం లో సూర్యప్రవేశం జరిగే సమయమే "సంక్రాంతి" ! సంక్రమణం అనగా రాశి లో మార్పు.

వ్యవసాయ ప్రధానమైన భారతీయ పండుగగా సంక్రాంతి ప్రసిద్ధి పొందింది. ప్రకృతి తో పాటుగా జీవిస్తున్న మన రైతుల జీవనవిధానం తో ముడిపడి ఉంది! పంట వేసి, కలుపు తీసి, కోత కోసి, ధాన్యం ఇంటికి రాగానే అతని పాదాలు ఆనందంతో గంతులు వేస్తాయి. ఉత్సవం జరుపుకోవాలని ఉబలాటపడుతాయి! ఆ సందర్భమే పుష్యమాసం లో జనవరి 13 నుంచి 16 వరకూ వచ్చే భోగి, సంక్రాంతి(పొంగల్), కనుమ పండుగలు.

సూర్యుడు మకరసంక్రమణం చెందే కాలం ఎంతో పవిత్రమైనది. దీనికి ఒక్కరోజు ముందే "భోగి" జరుపుకుంటారు. పురాతనపరంపర నుంచి నూతనత్వం లోనికి పరిణతి చెందటమే సంక్రమణం. పాతవ్యవస్థలోని చెడును మంటల్లో కాల్చి సజీవతత్త్వాన్ని మాత్రం గ్రహించి సమాజంలో గుణాత్మక పరివర్తనం చేయటమే "భోగి మంటలు" వెనుక అసలు ఉద్దేశ్యం. భోగిరోజున ఉదయమే లేచి తమ ఇళ్ళను శుభ్రం చేసి, ఇళ్ళ వాకిళ్ళలోనూ, రహదారుల కూడళ్ళలోనూ మంటలు పెట్టి, పాత వస్తువులని అందులో కాల్చి బూడిద చేసి, సంవత్సర కాలంలో వ్యక్తిగతంగా చేసిన చెడు పనులేమైనా ఉంటే వాటిని తమనుంచి దూరం చేసి, నవోదయ స్వర్ణ కిరణాల వెలుగులో ముందుకు నడవటమే భోగి ప్రాధాన్యత. భోగ్యమంటే ధనం, ధాన్యం మొదలైనవి.వీటిని మనకు అందించేది పుడమితల్లి. అలా లభించిన ధాన్యాలను స్వీకరించటంతో ఆరోగ్యం,పుష్టి ,ఆయుువు, శాంతి ,ఆనందం కలుగుతాయి. భోగిరోజున, సాయంత్రం కాగానే పిల్లలకు భోగి పళ్ళు (రేగు పళ్ళు) పోసి, పెద్దలు ఆశీర్వదిస్తారు. కొన్ని ప్రాంతాల్లో పిల్లల మెళ్ళో పంచదార చిలకల మాలలు వేస్తారు. పంజాబ్ లో 'లోహిడీ' అనీ, అరుణాచలప్రదేశ్ లో సానుజ్ అనీ భోగిని జరుపుకుంటారు. సంక్రాంతిని తిల్ గుడ్, పొంగల్ అనీ వ్యవహరిస్తారు. పంజాబ్ లో లోహిడీ రోజు ఇంటి ముందు వాకిట్లో కర్రలు, పుల్లలు వేసి లోహిడీ మంటలు పెట్టి అందులో ఇంటికి కొత్తగా

వచ్చిన మక్క ధాన్యాన్ని వేసి, పేలాలు(పాప్ కార్న్ ) తయారు చేసి, అందరికీ ప్రేమగా పంచుతారు. సాయంకాలం పిల్లలు డోలు, భజంత్రీలు వాయిస్తూ ఆనంద నృత్యాలు చేస్తారు.

ఇక సంక్రాంతి ముఖ్యమైన పండుగ. ఆ రోజు వాకిళ్ళలో సప్తవర్ణాలలో రథాల ముగ్గులు పెట్టి వాటిలో ఆవుపేడతో గొబ్బెమ్మలను ఏర్పాటు చేసి, పువ్వులతో అలంకరించి రవిని మకరరాశిలోకి ఆహ్వానిస్తారు మహిళలు. వేదకాలం నుంచీ పంచభూతాలైన సూర్యుడు, అగ్ని, వాయువు, నీరు, ఆకాశాలను మానవుడు ఆరాధిస్తూనే ఉన్నాడు. ఉదయాన్నే హరిదాసులు "హరిలో రంగహరి" అంటూ పాటలు పాడుతూ, తమ తలపై ఉన్న కలశములో బియ్యం, డబ్బులు వగైరా లను సమర్పించగానే "శ్రీ కృష్ణార్పణం" అంటూ వీధుల్లో విహరిస్తారు. ఇక వ్యవసాయములో ముఖ్యపాత్ర పోషించే ఎద్దులను సాక్షాత్ శివుని వాహనమైన నంది స్వరూపంగా భావిస్తూ... గంగిరెద్దును నూతన పట్టువస్త్రాలతో అలంకరించి, కొమ్ములకు, శరీరానికి సప్తవర్ణాలతో అలంకరణ చేసి ప్రతీ ఇంటికీ సన్నాయి మేళాలతో వాటిని తీసుకెళ్ళి ఆయా ఇంటి యజమానులు సమర్పించే కొత్త ధాన్యాన్ని స్వీకరిస్తారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తమిళనాడులోనూ తమ వాకిట్లో పొయ్యి వెలిగించి కొత్త వంటపాత్రకు పసుపుకొమ్ము కట్టి, పాత్రలోని చెరుకురసములో కొత్త బియ్యం పోసి ఉడికిస్తారు. అలా ఉడికి పొంగే పొంగల్ లో పాలు పోసి పొంగిస్తారు. అలా కొత్త బంగారువర్ణ ధాన్యము, కొత్త చెరుకు, కొత్త పసుపుతో పొంగలి తయారు చేస్తారు. దాన్ని సూర్యునికీ, అగ్నిదేవునికీ నివేదన చేసి, అందరికీ చక్రపొంగలిని పంచుతారు. గాలిపటాలు ఆకాశంలోకి ఎగురవేస్తూ పిల్లలూ, పెద్దలూ సంబరాల్లో



మునిగిపోతారు. ముగ్గుల పోటీ హడావిడి ఐతే అమ్మాయిలందరికీ చెప్పలేని ఉత్సాహాన్నిస్తుంది. మరికొన్ని ప్రాంతాల్లో కోడిపందాలు జరుగుతాయి. ఇలా ఇంటికి కట్టిన మామిడి తోరణాలూ, పట్టువస్త్రాలతో ప్రభలుజిమ్ము ఆడపడుచులూ సంక్రాంతి సస్య లక్ష్మిని ఆహ్వానిస్తారు!

ఇక సంక్రాంతి మరునాడు "మాట్టు పొంగల్" లేదా కనుమ. తమిళంలో "మాడు" అంటే ఆవు. పూర్వకాలం నుంచీ పశుసంపద ఎవరింట ఉంటే, వారు ఎంతో 'గౌరవం' (ఆవుల అరుపు ధ్వని) పొందారు. గోమాతలను, ఎద్దులను విశేషించి పూజిస్తారు. కనుమ రోజు తెలుగు ఆడపడుచులు సాంప్రదాయకమైన చక్కని అలంకరణలో, ఇంటింటికీ వెళ్ళి పసుపుకుంకుమలు పరస్పరం అందజేసుకుంటారు. దేవాలయాల సందర్శన చేసుకుంటారు. ఇలా మకరసంక్రాంతి పండుగ భారతావనిలో అందరికీ ఆనందాన్ని పంచెడి పండుగ. ఇలా తెలుగువారి ప్రతి వాకిట్లో సంక్రాంతి, స్వర్గముగా భాసిల్లుతుంది .

****

# తన ద్వేషమే తన శత్రువు!




ఒక గురువుగారు(Teacher), తన శిష్యులు(students) ఒకరితో ఒకరు సరిగ్గా మాట్లాడుకోవటం లేదనీ, వారిలో వారికి ఒకరంటే ఒకరికి పడటం లేదనీ గమనించారు! ఒకరోజు వారందరినీ పిలిచి "పిల్లలూ, ఈ రోజు మీరందరూ వెళ్ళి ఒక్కొక్కరూ, ఒక్కో సంచీ(Sack)లో బంగాళదుంపలను(potatoes) వేసుకుని తీసుకురండి! ఐతే ఒక విషయం గుర్తుంచుకొండి! మీకు ఎంత మంది పై ద్వేషం(hatred) , కోపం(anger) ఉన్నాయో, అన్ని బంగాళదుంపలను వేయాలి సంచీలో! " అని చెప్పారు!

అప్పుడు, శిష్యులందరూ వెళ్ళి, తమకు కోపం, ద్వేషం ఎంతమంది పై ఉన్నాయో ఆలోచించి, అన్ని బంగాళదుంపలను లెక్కించి సంచీలో వేసుకున్నారు!

తిరిగివచ్చిన పిల్లలను గురువుగారు అడిగారు "మీలో ఎవరు ఎక్కువ బంగాళదుంపలను తెచ్చారు?" అప్పుడు ఒక్కొక్కరూ "నేను 10 తెచ్చాను" "నేనైతే 12 తెచ్చాను!" "తెలుసా, నేనైతే 16 తెచ్చాను" అంటూ గొప్పగా చెప్పసాగారు. చివరికి, ఒక అబ్బాయి "నేను 28 తెచ్చాను" ... అనటం తో గురువుగారు, చిరునవ్వు నవ్వి "సరే, ఇప్పుడు మీరు మరో పని చేయాలి! మీరు తెచ్చిన సంచీ ని మీరు, నేను తిరిగి చెప్పేవరకూ మీ వీపు పై మోస్తూనే ఉండాలి, ఏ సమయం లోనూ కింద పెట్టకూడదు! సరేనా?!" అని అన్నారు.

పిల్లలందరూ మొదట ఈ ఆట బావుంది అనుకున్నారు! ఒక గంట తర్వాత బరువుగా అనిపించింది సంచీ! వెళ్ళి అడిగారు గురువుగారిని "ఇక కింద పెట్టొచ్చా?!" అని! గురువు గారేమో "ఊహూ! నేను తిరిగి చెప్పేవరకూ, అలాగే మోయాలి, అది రేపు కావచ్చు, ఇంకెప్పుడైనా కావచ్చు!" అని సమాధానమిచ్చారు! దానితో పిల్లలు అంత బరువును మోస్తూ పనులు చేసుకోసాగారు.


అలా, అలా... ఆ దుంపలు చివరికి కుళ్ళిపోయి, పాడయిపోయి, వాసన రావటం మొదలయ్యింది! ఐనా గురువుగారు కింద పెట్టమని మాత్రం అనుమతిని ఇవ్వట్లేదు! అప్పుడిక అందరూ కలిసి ఆ వాసన భరించలేక,

ఆ బరువు మోయలేక, ఏ పని మీదా మనసు లగ్నం చేయలేక, గురువుగారిని తమను ఈ బాధ నుండి కాపాడమని బతిమాలాడారు!

అప్పుడు, గురువుగారు ఇలా చెప్పారు "మీలో వేరేవారిపై ఉన్న ద్వేషం, కోపం కూడా ఈ బంగాళదుంపల బరువుతో సమానం. మీరు ఎంతమందిని ద్వేషిస్తున్నారో, అంత బరువుని మోస్తున్నారన్నమాట! ఆ ద్వేషం కూడా ఎక్కువరోజులు మోస్తే కుళ్ళిపోయిన బంగాళదుంపల దుర్వాసన మిమ్మల్ని వెంటాడినట్టే ఆ దుర్గుణం తాలూకు దుర్గంధం మీకూ అంటుతుంది, మీకు తెలియకుండా మనసులో ఎంత బరువు పెంచుకున్నారో తెలిసిందా? ఆ బంగాళ దుంపలు నష్టపోయిందేమీ లేకున్నా మీరు మాత్రం మీరు చేయాల్సిన పనులు ఏమీ చేయలేకపోయారు! ఇకనైనా మీరు పక్కవారిని ద్వేషించకుండా అందరిపట్లా ప్రేమగా ఉండండి! దానివల్ల మనసు తేలిగ్గా, హాయిగా ఉండి, ప్రశాంతమైన జీవితం గడపగలుగుతారు!" అని వివరించి చెప్పారు!

పిల్లలందరికీ ఇన్నిరోజులూ తాము గొడవపడి, ఎంతభారంగా గడిపారో గుర్తుకువచ్చింది!! ఇకపై, ఎవరిపైనా అకారణంగా ద్వేషం పెంచుకోమని గురువుగారికి ప్రమాణం చేసి, అందరూ కలిసి ఆడుకోవటానికి వెళ్ళారు!

****




పద్యం:

పనులెన్ని కలిగియున్నను
దినదినమున విద్యపెంపు ధీయుక్తుడవై
వినగోరుము సత్కథలను ;
కని విబుధులు సంతసించు గతినిఁ గుమారా!

అర్థం:

ఓ కుమారా! నీవు ప్రతిరోజూ చేయవలిసిన పనులు ఎన్ని ఉన్ననూ, వాటితో పాటు, మంచిబుద్ధి కలవాడవై జ్ఞానమును పెంచే మంచికథలను వింటూ ఉండాలి! అలా చేస్తే పెద్దలు సంతోషిస్తారు!



# సరదా సమయం FUN TIME

## FUN FACTS!

Know what, Kids? A goldfish has just 3 seconds of Memory Span! That means, if you were a goldfish, you would have already forgotten what book you are reading now! ☺

One more fact is 'Shark' is the only Fish that can blink with two of its eyes! ☺



మీకు తెలుసా, పిల్లలూ?! గోల్డ్ ఫిష్ అనే చేప ఏ విషయమైనా ఒక 3సెకన్లు మాత్రమే గుర్తుంచుకోగలదు! అంటే ,మీరు గోల్డ్ ఫిష్ అయ్యుంటే, మీరు ఇప్పుడు ఏ పుస్తకం చదువుతున్నారు?! అనేది మర్చిపోయేవారు!! ☺

మరో నిజం ఏంటంటే "షార్క్" చేప మాత్రమే ఒకేసారి తన రెండు కళ్ళతోనూ రెప్ప వేయగలదు! ☺

**ఇది తెలుసా?!**

మీ పుట్టినరోజు మీరే కాక, ప్రపంచంలో ఇంకా 9 మిలియన్ మంది అదేరోజు సెలబ్రేట్ చేసుకుంటారు!

9 million people have same birthday date as yours! Cool! You are so good at sharing! You are sharing your birthdate with 9million people!! ☺





## BRAIN TEASERS:

1. I have so many keys. But, can't open anything…Who am I?!
2. You buy it to eat, but, you don't eat it! What is it?!
3. What is as big as an elephant but weighs nothing?!
4. What gets smaller while ideas grow?!
5. What start with letter 'P' and ends with 'E' and has thousand letters in it?

Don't peek in! The answers are right in this page somewhere!

1. Piano 2.The Plate 3.It's Shadow 4.Pencil
5.Post Office

## Laugh a lot!

Chintu: What are you writing since 1 hour?!

Banti: A letter to my grandpa!

Chintu : why are you writing it so slowly?!

Banti: Because, he cannot read so FAST !








TARANGiNi
Telugu Association of Greater Cincinnati









# రమణీయం... ఈ తరంగణీయం!!

























# తెలుగు పాఠశాల- బాల భారతి ప్రారంభోత్సవం

TARANGiNi has inaugurated Telugu Patasala and Bala Bharathi on September 1, 2012. It was such a great motivation to see many kids having enrolled to learn Telugu. Telugu Patasala aims that each kid should be proficient in writing& reading Telugu Script. Bala Bharati is an add-on program for teaching kids **Telugu Pems, Songs, Moral Stories, Festivals, Prominent personalities and famous places of India.** We appreciate the kids who are already on their way to catch up many Telugu words in this issue.

తరంగిణి ఆధ్వర్యములో Cincinnati చిన్నారులకు తెలుగు నేర్పే సత్సంకల్పం తో తెలుగు పాఠశాల ప్రారంభమయింది. సెప్టెంబర్ 1, 2012 న A+ Advanced Learning Center, 6011 TylersVille Road, Suite-2, Mason, OH 45040 లో మొదలైన ఈ కార్యక్రమానికి విశేష సంఖ్యలో పిల్లలు హాజరవటం, తెలుగువారు తమ సంస్కృతి ని తమ పిల్లలకు నేర్పటానికి ఉత్సాహంగా రిజిస్టర్ చేసుకోవటం తరంగిణి ఆశయానికి కొత్త బలాన్ని చేకూర్చింది. అలాగే, తెలుగు నేర్చుకునే చిన్నారులకు చిట్టి పొట్టి నీతి కథలు, పద్యాలు, గేయాలు, చారిత్రక ప్రదేశాలు, పండుగలు, ప్రసిద్ధ వ్యక్తులు మరియు తెలుగు సంస్కృతి గొప్పతనము నేర్పటానికి "బాలభారతి" కార్యక్రమము కూడా ప్రారంభించబడింది. ప్రతి శనివారం 2PM నుంచి 4PM వరకు ఈ రెండు క్లాసులు నిర్వహించబడుతున్నాయి.

ఈ సందర్భంగా తెలుగు లిపి ని వ్రాయటం, చదవటం తెలుగు పాఠశాల ద్వారా చిన్నారులకు నేర్పుతున్న ఉపాధ్యాయురాలు శ్రీమతి లక్ష్మి కల్లకురి గారికి, "బాలభారతి" సమయంలో పిల్లలకు తెలుగు భాష లోని గేయాలు, పద్యాలు మొదలైనవి పరిచయం చేస్తున్న శ్రీమతి వసుంధర దాసరి గారికి తరంగిణి తరపున ధన్యవాదాలు. చక్కటి సదాశయానికి ప్రోత్సాహాన్ని అందించటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు.



సాహితి

## మా తెలుగు తల్లికి మరో చిన్ని మల్లెపూదండ...

DEEPTHI SRINIVAS PENDYALA

అదొక అందాల పూదోట...వర్ణనలకందని విరివర్ణాల కలబోత
చెంగు చెంగున గెంతులు వేసే చిన్నారి చేమంతులూ
ముద్దు ముద్దు మాటలతో అలరించు ముద్ద మందారాలూ
అక్షర మల్లియలను ఏరుతూ, సుకుమారంగా మాలలు అల్లుతున్నాయి...

వేన వేల ఏళ్ళు రారాణిలా విరాజిల్లుతూ వెలుగు వెలిగిన ఆ తల్లి కోసం...
ఎందరో కవుల,కళాపోషకుల నిత్య నీరాజనాలు అందుకున్న తల్లి కోసం...
పద్య ఛంధస్సుల్లో,కృష్ణదేవరాయల కృతులలో మెరిసిన బంగారు తల్లి కోసం...



ప్రస్తుత పరిస్థితి లో తన పిల్లలు పరభాషకు దాసోహమవుతూంటే
తనని నిర్లక్ష్యించటమే నవ నాగరికత అని మభ్యపడుతూంటే
తెలుగు రాదన్న విషయమూ అదో గొప్పగా ప్రకటించుకుంటూంటే

ఆ దౌర్భాగ్యాన్ని చూస్తూ తల్లడిల్లుతూన్న తల్లి కోసం...
రాని వార్ధక్యాన్ని స్వీకరించటానికి సిద్ధపడుతూన్న తల్లి కోసం...
తను భారమైన తరాన్ని చూస్తూ కుంగిపోతూన్న తల్లి కోసం...

అదిగో పూ ..దండను కూర్చాయి చిన్నారి చేతులు!
ఆ తల్లి భవ్యభవితకై సంకల్పించిన బాలభారతి దారమవగా...
తరంగిణి తలచిన తెలుగు వెలుగుల కల సాకారమవగా...!!

తన ఉనికి కనుమరుగు కాలేదనీ
తన ఠీవి తిరిగి తనకు రానుందనీ
తన ప్రాభవం గతస్మృతుల్లోనే మిగిలిపోదనీ
తన వైభవం మరల మరింత పెరగనుందనీ

వేస్తున్న పూదండ సౌరభాలే సాక్షిగా...
ఇస్తున్న మంగళారతుల వెలుగుల సాక్షిగా...
చెబుతున్న చిన్నారులని మనసారా దీవిస్తోంది తెలుగు తల్లి!

# భావుకతా, నీకిదే పునఃస్వాగతం!!

**DEEPTHI SRINIVAS PENDYALA**
deepthinivas@gmail.com

*నా మనసు అడుగు పొరలలో ఎక్కడో నీ ఉనికి*
*కదిలిస్తుంది నన్ను నీ తాలుకు చిన్న కెరటం లాంటి జ్ఞాపకమై*

*ఆవేదనలో నాకు తోడువై, భావమై పెల్లుబికి నాతో అన్నీ అక్షర రూపం చేయించావు*
*ఆనందంలో నా నీడవై, అవ్యక్త భావనలు సైతం నా ప్రతీ పలుకులోనూ ప్రతిబింబించావు*

*నా ప్రతీ ఊహకూ జీవం పోసి అద్భుతమైన ఆకృతినిచ్చావు*
*కలలు సాకారమైన అందమైన ఈ జీవితానికి ప్రేరణ నీవైనావు*


*నాలో ఎక్కడో అణువై నిక్షిప్తమై దాగున్న భావుకతా...*
*ఇపుడెంత పిలిచినా నా అంతరంగాల్లోకి రావు కదా?!*

*నీ జతగా నే విహరించిన ఊహాలోకాలన్నీ ప్రస్తుత నా నివాసాలే కదా*
*ఐననూ ఆ భావనతో జనించే సంతోషం అనుభవించలేని యాంత్రికత*

*ఏదో తెలీని వెలితి నా అనుభూతులలో*
*ఇది నీవు మాయమవటం వలననో...*
*లేక నిన్ని న్నాళ్ళూ లక్ష్యించని ఫలితమో!?*

*నా అందమైన వ్యాపకానికి తిరిగి శ్రీకారం చుట్టమని నిన్ను ఆహ్వానిస్తూ...*

*......నీ గత చిరునామా!*



మీలో ఎంతో సృజనాత్మకత ఉండి ఉండవచ్చు! కానీ, ఈ పరుగుల జీవన ప్రవాహం లో మీ ప్రతిభ ను మరిచి ఉండవచ్చు! తిరిగి మీ కలాన్ని ఒక్కసారి తట్టండి! మీ హృది గది లో పదిల పరిచిన జ్ఞాపకాల పుస్తకం లో మరుగు పడిన ని మీ భావుకత పేజీ ని తిరిగి కొత్తగా వ్రాయండి! తరంగిణి "తెలుగు-వెలుగు" సంచిక మీ రచనలకు ఆహ్వానం పలుకుతుంది!!

# Sports Result Page

| Event | Winner | Runners 2nd / 3rd |
|---|---|---|
| | | |
| CHESS | | |
| 10 & Below | Kalpak Duddella | Vignesh Gogineni |
| 12 & Below | Kiran Boyinepally | Vardhan Avasarala |
| 13 & Above | Shobhan Ponna | Vardhan Avasarala |
| | | |
| CARROMS | | |
| 12 & Below Singles | Vardhan Avasarala | Sai Madichetty |
| Mens Singles | Not Completed - At Semi -Finals - | |
| | Pantulu Avasarala/Raman Abbu & Naresh Gutta/Rao Avanthsa | |
| Womens Singles | Sailaja Bankuru | Padma Devineni |
| Womens Doubles | Not Completed - At Finals - | |
| | Madhavi Muddana/Padma Devineni & Sailaja Bankuru/Sudha Avasarala | |
| | | |
| TABLE TENNIS | | |
| Kids Singles | Vardhan Avasarala | Kiran Boyinepally |
| Kids Doubles | Vardhan Avasarala / Bhavya | Nishanth Sanakari / Vineet Prasad |
| Mens Singles | Prashanth | Srinivas Annapantula |
| Mens Doubles | Srinivas Annapantula / Sridhar Adusumilli | Prashanth / Raju Kunaparaju |
| | | |
| ESSAY WRITING | | |
| Under 14 | Mounica Burada | Ramya Gutta / Megha Battina |
| Consolation Price | Tani Madichetty | |
| | | |
| Bathukamma (2012) | Sunitha Reddy | Vijaya Chatla |
| Bathukamma (2011) | Aparna Chada | Sharada Palley / Padma Thota |
| | | |
| TENNIS | | |
| Under 10 | Sanjana Reddy | Tejas Pisati |
| Under 14 | Shashank Reddy | SaiPrakash Goli |
| Mens (Singles) | Hemanth Rana | Sankeerth Reddy |
| Mens (Doubles) | Hemanth Rana / Srikanth Akarapu | Suresh Devarakonda / Srinivas Grandhi |
| Womens (Singles) | Madhuri Kunaparaju | Harmandeep Buttar |
| Mixed Doubles | Prashanth Vadyala / Madhuri Kunaparaju | Nihar Kurapati / Harmandeep Buttar |
| | | |
| CRICKET | Cinci Cricket Jattu | Florence Cricket Club |
| Tarangini Cricket Tournament | Cinci Cricket Jattu | Florence Cricket Club |
| | Sridhar Ravuri © | Prashanth Vadyala © |
| | Sunil Ramineni | Sankeerth Reddy Chinthala |
| | Srimanth Gada | Prasad Koneru |
| | Suman Jillella | Deepak Ramagiri |
| | Prakash Goswami | Srikanth Akarapu |
| | Raman Choudhary | Srikanth reddy Anugu |
| | Gaurav Diwan | Venkatram Chinthala |
| | Kishore Thangadurai | Suman Avaduta |
| | | Krishna Arutla |
| | | Shailender Reddy Chintakuntla |

# బతుకమ్మ పండుగ సంబరాలు

**TARANGiNi has celebrated Bathukamma Festival on October 20, 2012 at Pine Hill Lakes Park near Mason Community Center. As it was one of the awaiting festive events of TARANGiNi, families across from the Cincinnati came together to celebrate this colorful festival. The delicious dinner with all tasty offerings (*Prasadam*) was the highlight of this event!**



**తరంగిణి నిర్వహించిన బతుకమ్మ పండుగ సంబరాలు కోలాహలంగా సాగాయి. దసరా నవరాత్రులలో దుర్గామాతను బతుకమ్మ రూపాలలో కొలువుదీర్చి, తెలుగింటి ఆడపడుచులు అంతా కలిసి ఆ తల్లి ఆశీస్సులు వేడుతూ, ఆనందంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టుచీరల రెపరెపలతో, రుచికరమైన ప్రసాదాలతో, అన్నిటికీ మించి అందమైన పూలతో అలంకరించిన బతుకమ్మలతో "మేసన్ కమ్యూనిటీ సెంటర్" నిజమైన పండుగ కళ సంతరించుకుంది.**

****



# తరుణీ తరంగిణి!

మీరు ఈ నెలలో పిల్లలతో ఎంత సమయం గడిపారు?! ఇంట్లో ఉండే సమయం అంతా దాదాపుగా పిల్లలతోనే కదా, అంటారా? అలా కాదు మీ పిల్లలతో ఈ నెలలో ఎన్నిసార్లు బోర్డ్ గేమ్స్ ఆడారు? ఎన్నిసార్లు వారితో కలిసి మ్యూజిక్ ఆన్ చేసి సరదాగా డ్యాన్స్ చేసారు?! ఏదో ఒక పద్ధతిలో, పిల్లలతో ఎంత సమయం వారితో కూర్చుని వారితో మాట్లాడుతూ కానీ, లేదా ఏదైనా కౌన్సిలింగ్ (లెక్చర్ టైం మినహా) చేస్తూనో, కథలు చెబుతూనో గడిపారనేది ఈ ప్రశ్న ఉద్దేశ్యం! "అంత సమయం ఎక్కడుందీ? చెప్పటానికి అన్నీ బానే ఉంటాయి" అనుకుంటున్నారు కదూ? చేయటానికి ఇంకా బావుంటాయండీ! కాకపోతే కొన్నింటికి ప్రాధాన్యతను ఇవ్వము అంతే! నిజం చెప్పాలంటే, తరాలు మారుతుంటే జీవన శైలి మారుతుంది, జీవించే ప్రాంతాలు, జీవన ప్రమాణాలూ మారుతాయి, కానీ ఎన్ని మారినా, కన్నప్రేమ మారదు. మన ప్రేమకు కొలమానం అసలే లేదు.

మనం ఎంత సంపాదించినా పిల్లల కోసమే! మనం ఎంత కష్టపడ్డా, అదీ పిల్లల కోసమే! కన్న క్షణం నుంచీ, పసిపాపకు ఏమి కావాలో అన్నీ సమకూర్చుకుంటాము. మోటార్ స్కిల్స్ బిల్డ్ అవుతాయంటూ రకరకాల టాయ్స్ కొనిపెడతాము. కాస్త పెద్దయ్యాక ప్రీస్కూల్ కి వెళ్ళటం మొదలవగానే బుక్స్ బోల్డన్ని కొనేసి, రోజూ కథలు చెబుతాము. ఇక క్యారెక్టర్ టాయ్స్ కొనటం సంగతి చెప్పక్కర్లేదు. వారి ఉల్లాసాన్ని పెంచటానికి గేం కన్సోల్స్,వీడియోస్ కొనటము మొదలవుతుందైతే పెద్దపిల్లలైనా ఆ కొనటం కొన "సాగు..తూనే" ఉంటుంది.

ఇక కిండర్ గార్టెన్ మొదలయ్యిందా?! చెప్పలేని హడావిడి, చూస్తూనే పెరిగి పోతుంటారు. ఈ మధ్యలో అకడమిక్ స్కిల్స్ పెంచటానికి Kumon, Math Squared లాంటివి తెలీకుండానే చొరబడుతాయి పిల్లల షెడ్యూల్ లోకి! ఇక , స్పోర్ట్స్ సంగతి చెప్పక్కర్లేదు. సాకర్ అనీ, టెన్నిస్ అనీ, స్విమ్మింగ్ అనీ...! మనం మన సంస్కృతి ని మన పిల్లలకు అందించాలనే తపన కారణంగా క్లాసికల్ డ్యాన్స్, మ్యూజిక్ కూడా వచ్చి చేరుతాయి మన జీవనప్రవాహం లోకి! ఇక్కడ, చాలామంది తల్లుల ఆరాటం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. ఏ పండుగ వచ్చినా పిల్లలకు సంప్రదాయ బట్టలు వేసి ఆనందిస్తారు. మన సంస్కృతి ఏంటో పిల్లలకు చెప్పగలిగే ఏ సందర్భాన్నీ వదులుకోరు. ఎక్కడి మేసన్(Mason city), ఎక్కడి డౌన్ టౌన్ (Blue Ash, Downtown)...ఏ దూరాలనూ

లెక్కచేయక పిల్లలను , తెలుగు పాఠశాలకు, శాస్త్రీయ సంగీతం క్లాసులకు తీసుకువచ్చే తల్లి, దండ్రులను చూసాము.

ఇక వెకేషన్ ప్లాన్స్, అమ్యూజ్ మెంట్ పార్క్స్ మొదలైనవి చెప్పక్కర్లేదు. పిల్లల మొహాల్లో సంతోషం చూడాలంటే ఎన్ని వేల డాలర్లు ఐనా "డోంట్ కేర్" అనేస్తాము కదా!

మరి, ఇలా ఇన్ని రకాలుగా పిల్లలకోసం ఆరాటపడుతుంటే, ఇప్పుడు మనం పిల్లలతో కలిసి కూర్చుని డ్యాన్స్ చేయట్లేదనో, లేక కాసేపు బోర్డ్ గేమ్స్ ఆడట్లేదనో గిల్ట్ ట్రిప్స్ కి పంపటం కరెక్ట్ కాదు కదూ?!

సరే ఐతే, ఒక్కసారి మరో కోణం ఆలోచిద్దాము! మనం మన చిన్నప్పుడు, ఓ పదీ పదిహేను రోజుల దసరా సెలవులూ, సంక్రాంతి కి మరో పదిరోజులూ, ఇక వేసవి కాలమైతే ఏకంగా 2 నెలల సెలవులూ...ఎంత ఎంజాయ్ చేసేవారిమనీ? హాలిడేస్ రాగానే ఎంచక్కా అమ్మమ్మ, తాతయ్యల దగ్గరికో, లేక నానమ్మా, తాతయ్యల దగ్గరికో వెళ్ళిపోవటం, పిన్నులూ, పెద్దమ్మలూ, మేనమామలూ, మేనత్తలూ...వారి పిల్లలూ...కలిసి ఆడుకోవటమూ, నానా హడావిడీ చేయటమూ, , అందరమూ కలిసి నాకు ఫస్ట్ అంటే నాకు ఫస్ట్ అని పోటీలు పడుతూ ఇష్టంగా అమ్మమ్మ చేతి గోరుముద్దలు తినటమూ, మనల్ని చూడటానికి వచ్చే దగ్గరలో ఉండే బంధువులూ, వారి పిల్లలూ......ఇలా, ఆత్మీయతలూ, అనుబంధాలు అనే పెద్ద పెద్ద పదాలకు అర్థం తెలీని రోజుల్లోనే మనం ఆ అనుబంధాలలో, పెద్దవాళ్ళు చేసే అపురూపాలలో మనసు నిండైన మధుర జ్ఞాపకాలు పోగుచేసుకున్నాము. తోటల్లో, పొలాల్లో రెక్కలు విచ్చుకున్న పక్షుల్లా ఎంత స్వేచ్ఛగా తిరిగే వారమనీ?! రకరకాల పిండివంటలు, గంపలకొద్దీ తాజా పండ్లు... ఎప్పుడూ ఏదో నములుతూ, లేగదూడల్లా ఎగురుతూ...అసలు, ఆ రోజులు తలుచుకుంటే ఈ లోకానికి వచ్చి పడాలంటేనే ఎంతో సమయం పడుతుంది! ఇలాంటి మధురస్మృతులు మన పిల్లలకు ఎన్ని ఉంటాయండీ?! అసలు, వీళ్ళకు వీళ్ళ ఫస్ట్ కజిన్స్ తో బంధాలే అంతంత మాత్రం. ఇక అనుభూతులకు చోటేది?! ఇంత అందమైన అత్మీయతల మధ్య గడిపిన మనమే, అందరినీ వదిలి వచ్చి, (వినటానికి నిష్టూరంగా ఉన్నా నిజం కాదనలేముకదా?) కాస్త ప్రాక్టికల్ గా తయారవుతున్నాము. మరి, మన పిల్లలకైతే చాలా తక్కువ సమయం బంధువులందరి మధ్యా గడిపే అవకాశం వస్తుంది. అందులో వీళ్ళకు వారితో మొహమాటాలు వదిలి నార్మలైజ్ కావటానికే సగం సమయం గడిచిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో, పిల్లల్లో ఆ సుతిమెత్తని సెంటిమెంట్స్ ఎలా పెరుగుతాయి?! ఇప్పుడు సరే, పెద్దయ్యాక


పిల్లలు, తల్లిదండ్రుల కోసం ఎవరైనా అతిథులు ఇంటికి వస్తే, కనీసం చిరునవ్వుతో విష్ కూడా చేయకుండా, ఒక చూపు విసిరేసి, తిరిగి తమ పనిలో తాము నిమగ్నమయ్యేంత ప్రాక్టికల్ గా తయారవుతే మనం అది జీర్ణించుకోగలమా? ఇంకాస్త ముందుకు వెళ్ళి ఊహించుకుంటే, పెద్దయ్యాక ఎక్కడో ఓ చోట సెటిల్ అయ్యాక, వారిని చూడటానికి మనం వెళితే ఒకసారి డోర్ తీసి, 'హాయ్ మాం, హాయ్ డాడ్" అని ఒక పలకరింపు తో సరిపెట్టి తమ రూం కి వెళ్ళిపోయే పరిస్థితి ఊహించండి?! ప్రస్తుతం మనకు ఈ సన్నివేశం, ఊహ లో అంత భయంకరంగా అనిపించినా, లేకున్నా... ఆ వయసుకి అది పెద్ద శిక్షలా ఉంటుంది.

“ఆప్యాయంగా కాసేపయినా మనతో మాట్లాడరే?! మనం అపురూపంగా పెంచుకున్న ఆ పిల్లలేనా వీళ్ళు" అనిపించే ఆ బాధ వర్ణనాతీతం. ఆ పరిస్థితి రాకూడదనుకుంటే వారికి కాస్త సున్నితమైన సెంటిమెంట్స్ కి స్పందించే స్వభావం అలవర్చాలి. ఆ స్వభావం ఊరకనే రాదు. మన పిల్లలకు మనమే రోల్ మోడల్స్ మి! మనము ఇప్పుడు వారితో ఎంత సమయం కేటాయిస్తూ, వారితో ఆడుతూ, పాడుతూ, సరదా ఐన కుటుంబ వాతావరణం కల్పిస్తామో అదే పరంపర వాళ్ళూ కొనసాగిస్తారు. మనం చిన్ననాట పొందిన మన బంధువుల ప్రేమనూ ఎలాగూ వారికి అనుభవం లోనికి తేలేము. కనీసం, ఇంట్లో ఉన్న అమ్మా, నాన్న, సిబ్లింగ్స్ తో ఐనా వారి అనుబంధాలు పటిష్ఠం కావలిసిన అవసరం ఉంది.

మనకు ఇష్టమైన విషయం ఎంత కష్టమైనా చేసి తీరుతాము. అలాగే , కుటుంబం లో అనురాగాలు అల్లుకోవాలంటే మీరు ఎంత బిజీ గా ఉన్నా, కొంత సమయం మీ పిల్లలతో నవ్వుతూ, తుళ్ళుతూ గడపటం ఎంతో అవసరం! వాస్తవానికి, ఆ కాస్త సమయంలో వారి మొహాల్లో పూచే నవ్వులు మనకు కలిగించే ఆనందం మాటల్లో చెప్పలేము! మన మానసిక ఉల్లాసానికే కాక, వారి మేధోవికాసానికి ఎంతో తోడ్పడుతాయి కూడాను! ఆ వాతావరణం పిల్లలతో పాటు మీలో కూడా చాలా ఉత్సాహకరమైన మార్పును తీసుకొచ్చి జీవితాన్ని ఉత్తేజభరితం చేస్తుంది!

ముగింపు: మన భారతదేశం లోని రాష్ట్రపతులు అందరిలోనూ అబ్దుల్ కలాం మనకు, చాలా మంది యువతీ యువకుల మనసుకు అతి చేరువగా రాగలగటానికి కారణం అతని వ్యక్తిత్వం లో భాగమైన పసిపిల్లాడి మనస్తత్వం! తన బాల్యం లో తల్లిదండ్రులు సామాన్యమైన కుటుంబీకులైనా, చిన్న చిన్న అనుబంధాలకు పిల్లలను అలవాటు చేసిన తీరు అతన్ని అమితంగా ప్రభావితం చేసింది. ఆ జ్ఞాపకాల మూలంగా, ఆయన భావి

పౌరులు కూడా అలా సున్నిత భావాలతో పెరగాలని కోరుకుంటారు. ఎక్కువగా పిల్లలు, యువతీ యువకుల మధ్య గడుపుతూ ఆ ఆనందం అందరికీ పంచాలని ప్రయత్నిస్తారు. మన చిన్నారులు కూడా భవిష్యత్తులో తమ తమ రంగాల్లో అద్భుత విజయాలు సాధించటంతో పాటు, విలక్షణమైన చక్కటి వ్యక్తిత్వం తో కూడా పలువురినీ ఆకట్టుకునే గొప్పవారుగా ఎదగటానికి మన వంతు ప్రయత్నం చేద్దాము! - **By : Deepthi Pendyala - deepthinivas@gmail.com.**




చిన్న చిట్కా!
ఒక గ్రీన్ యాపిల్ ని పేస్ట్ చేసి ,అందులో 1/2స్పూన్ ఆలివ్ ఆయిల్ కలిపి ఫేస్ ప్యాక్ వేసుకుంటే ,క్లియర్ స్కిన్ మీ సొంతం!!

Tip: Make paste of a green apple and add 1/2 spoon olive oil. Apply it as face pack and feel the softy soft difference!

తెలుగువారు గర్వించదగిన మహిళామణులుగా మనలో చాలామందికి సరోజినీ నాయుడు,దుర్గాభాయి దేశ్ ముఖ్ లాంటి వారు మాత్రమే తెలుసు.

ఒక్కోసారి పేరెక్కడో విన్నట్టుగానే,చిన్నప్పుడు ఏదో చదివినట్టుగా సుపరిచితంగా అనిపించినా వారి గురించి ఏమీ చెప్పలేకపోతాము! అలాంటి వారిలో ఒకరి గురించి క్లుప్తంగా తెలుసుకుందామా?!

శాంతాబాయి కిర్లోస్కర్ (1901-1986):

20వ శతాబ్దము తొలి రోజుల్లో అసలు ఆడవారంటే వంటింటికి మాత్రమే పరిమితము అని భావించే రోజుల్లో, వైద్యశాస్త్రం లో పట్టా పొంది హైదరాబాద్ తొలి మహిళా వైద్యురాలిగా పేరు తెచుకున్నారు. ప్రజాసేవకై ఎన్నో సంఘాలలో సభ్యురాలిగా వాటి అభివృద్ధి కి కృషి చేశారు.

తల్లి కాశీబాయి ప్రోత్సాహంతో పెద్దల ఇష్టానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని లాహోర్ యూనివర్సిటీ లో బాలికల హార్టింజ్ కాలేజీ లో M.B.B.S.పూర్తి చేశారు.వెంటనే నిజాం రాజ్యం లో ని బీదర్ లో రెండేళ్ళపాటు మెడికల్ ఆఫీసర్ గా పనిచేశారు.తర్వాత 1929 నుండి 1936 వరకూ కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ హాస్పిటల్ (King Edward Memorial hospital) ,సికింద్రాబాద్ లో అసిస్టెంట్ సర్జన్ గా ఉన్నారు.

హైదరాబాద్ నగరంలోనే మొట్ట మొదటి స్త్రీల మెటర్నిటీ హాస్పిటల్ (First Maternity Hospital)ని కింగ్ కోఠి రోడ్ లో 1936 లో నెలకొల్పారు.1938 లో డబ్లిన్ వెళ్ళి వైద్యశాస్త్రంలో ఉన్నతవిద్య పట్టా తీసుకుని వచ్చారు.

స్త్రీ శిశు సంక్షేమ సంఘం,మహరాష్ట్ర మండలి,మాజీ జైలు ఖైదీ సహాయ సంస్థ...ఇలా ఎన్నో సంఘాలలో ఉంటూ వాటిని సాధ్యమైన మేరకు అభివృద్ధి చేశారు.

ఇక స్పోర్ట్స్ అంటే శాంతా బాయి కి ఎంతో మక్కువ. తన 60యేళ్ళ వరకూ టెన్నిస్ ఆడుతూనే ఉన్నారు. తన 70 యేళ్ళ వయసులో కూడా స్విమ్మింగ్ చేసేవారు. హైదరాబాద్ లో ఖోఖో ,కబాడి అసోసియేషన్ ప్రెసిడెంట్ గా క్రీడల అభివృద్ధి కి తన వంతు కృషి చేసారు.

**Small tip!**

Want a fresh smell in home after deep fries?! Take 3tsp of cloves in 2 cups of water and boil for 15 minutes! You can get rid of strong cooking odors.

2కప్స్ నీటిలో 3 చెంచాల లవంగం వేసి 15నిమిషాలు మరిగించి చూడండి! వంటింటి ఘాటు వాసనలన్నీ పరార్!!

బరువు తగ్గాలనుందా? 1LB తగ్గటానికి మీరు 3,500కేలరీలు ఖర్చు చేయాలి. అంటే రోజు 500 కేలరీస్ ఆహారం తగ్గిస్తే , వారంలో 1LB తగ్గగలరు! కానీ ఆరోగ్యమూ ముఖ్యమే కనుక, 250కేలరీస్ ఏదయినా ఎక్సర్ సైజ్ చేసి బర్న్ చేయగలిగితే, మరో 250 ఈజీ గా ఆహారం విషయంలో తగ్గించుకోవచ్చు!

**మన తెలుగు మాసములు, ఋతువులు మరియు కాలములను మరో మారు పున:శ్చరణ చేసుకుందాము!**

| *తెలుగు నెలలు (మాసములు) :* | *తెలుగు ఋతువులు :* | *తెలుగు కాలములు:* |
|---|---|---|
| 1.చైత్ర మాసం<br>2.వైశాఖ మాసం | వసంత ఋతువు | వేసవికాలం |
| 3.జ్యేష్ఠ మాసం<br>4.ఆషాఢ మాసం | గ్రీష్మ ఋతువు | |
| 5.శ్రావణ మాసం<br>6.భాద్రపద మాసం | వర్ష ఋతువు | వర్షాకాలం |
| 7.ఆశ్వయుజ మాసం<br>8.కార్తీక మాసం | శరదృతువు | |
| 9.మార్గశిర మాసం<br>10.పుష్య మాసం | హేమంత ఋతువు | శీతాకాలం |
| 11.మాఘ మాసం<br>12.ఫాల్గుణ మాసం | శిశిర ఋతువు | |

# Physician Associates of Kemper

WISHING YOU

**HAPPY DIWALI!**






# Radhika Donepudi, M.D

**Board Certified Family Physician**

**140 West Kemper Road**

**Springdale, OH 45246**

**Ph: 513-671-2902**


Mason Math Squared Learning Center
Experience the power of Math
M2ATH
SQUARED EDUCATION
Math Squared individualized and self-motivated learning program is specially designed for Pre-K to 6th graders to
✓ Improve overall math skills,
✓ Build solid conceptual foundation,
✓ Develop strong problem solving ability,
✓ Stimulate divergent and creative thinking,
✓ Strengthen self-esteem by working out challenges,
✓ Explore the world of logic and geometry proposition,
✓ And, experience the power of math and enjoy it.
Contact: Lakshmi Vytla
(513) 234-4492 or 304-0976
www.Mason-Mathsquared.com
Email: lakshmi@mason-mathsquared.com
5120 Cedar Village Dr., Mason, OH 45040
Members Special: $40 off of 1st month Fee. Coupon valid only at Mason Math Squared Learning Center. Exp: 06/30/12
Give Your Child a Gift That Will Last a Lifetime


BOMBAY GROCERS INC
Quality Indian Groceries
11965 Lebanon Rd
Sharonville, OH 45241
Phone : 513-733-5050
Fax : 513-733-1302
Business Hours.
OPEN 7 DAYS A WEEK
9 AM TO 9 PM

# Professional Accounting & Consulting

**Certified Public Accountants**

- Business and Personal Tax Filings.
- Payroll
- Accounts Receivable and Payable
- 501 C(3) Filing and Compliance
- Churches
- Not-for Profit
- Gas stations and small businesses
- Estate Planning
- Trusts, Wills and Tax Planning

6406 Thornberry Ct, #220A
Mason, OH 45040
satishcpa@pafohio.com
Tel: 513-587-4000
Fax: 513-672-9478




## Satish Gangam , CPA, ACA

Certified Public Accountants

CPA
America Counts on CPAs®

**TARANGiNi, The Telugu Association of Greater Cincinnati thank all our volunteers for their contribution and time in TARANGiNi initiated activities!**

**Our events couldnot have been a great success without help!**

**HAPPY DIWALI!**

**Team TARANGiNi**


PATEL BROTHERS
"Celebrating Our Food....Our Culture"

BEST TASTE SWAD IN TOWN

11985 LEBANON RD.
SHARONVILLE
OH 45241
Tel: 513.769.0400
Fax: 513.769.0415

SHAFIQUE GHASLETWALA
969 Reading Rd
Suite D
Mason, OH 45040



## Ruby Travels LLC

"We will show you the world."

Air • Cruises • Tours • Packages

Phone: 513-204-2838
513-309-0765
Open 7 Days A Week

Fax# 513-672-0014
E-mail: rubytravelsagency@yahoo.com

## NIVA GROCERS

Open 7 days from 11AM to 8:30 PM

### $5.00 off

When you spend $50* or more

6182 Tylersville Rd.
Mason, OH 45040
(513) 234–0888

11974 Lebanon Rd.
Sharonville, OH 45241
(513) 563-6482

* Rice and atta not included

## NIVA GROCERS

Open 7 days from 11AM to 8:30 PM

### $2.00 off

When you spend $25* or more

6182 Tylersville Rd.
Mason, OH 45040
(513) 234–0888

11974 Lebanon Rd.
Sharonville, OH 45241
(513) 563-6482

* Rice and atta not included


Ranjith & Aparna Chada
Wishes All TARANGiNi Members…
దీపావళి శుభాకాంక్షలు!


Dr.RangaSai Brahmamdam
Wishes
All TARANGiNi Members…
దీపావళి శుభాకాంక్షలు!

# Dental Care for the whole family

OPTIMAL FAMILY DENTAL



Dr. Meera Thunga, DDS

969 Reading Rd. Ste. J, Mason, OH 45050
www.ofdental.com
smile@ofdental.com

**PHONE: 513-770-0063**



Ohio Gastroenterology & Liver Institute
Global expertise, local care

**Ohio Gastroenterology & Liver Institute**

**wishes you a**

**HAPPY DIWALI!**



**Ravi Ravinuthala, MD, MRCP(UK)**

Board certified in
Gastroenterology and Transplant Hepatology

Director, *Liver Clinic at Ohio GI*
Director, *Mercy Health Liver Center*
Associate Professor of Gastroenterology,
*University of Kentucky, Lexington, KY*
Medical Director, *UK Liver Transplant Clinic*

***Comprehensive care for all gastrointestinal & liver problems***

8271 Cornell Rd, Ste 730, Cincinnati, OH 45249
4746 Montgomery Rd, Cincinnati, OH 45212


Dr. Santosh & Manju LIKKI
(Nethra Incorporation)
Wishes
Tarangini Members
HAPPY DIWALI!